# నవయుగ వైతాళికుడు బోయిభీమన్న

- శతజయంతి సభలో గవర్నర్ నరసింహన్ వ్యాఖ్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: "నేను కవిని కాదు.. రచయితనూ కాదు.. కానీ, మహాకవి బోయిభీమన్న రాసిన సామాజిక న్యాయం అనే మాట నన్నెంతో ప్రభావితుణ్ని చేసింది" అని గవర్నర్ నరసింహన్ అన్నారు. ఆయన రచనల్లోని సందేశాన్ని గ్రహించి ప్రజల కష్టాల్ని దూరం చేయడానికి ప్రభుత్వం తగిన విధంగా స్పందిస్తే.. ఆ మహావ్యక్తికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామనిగవర్నర్ చెప్పారు. పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ, బోయిభీమన్న సాహిత్య పీఠం, సాహితీ నిధి ట్రస్టుల సంయుక్త



బోయి భీమన్న పురస్కారాన్ని సోమసుందర్‌కు అందజేస్తున్న గవర్నర్ నరసింహన్.

ఆధ్వర్యంలో భీమన్న శతజయంతి ఉత్సవాలు రవీంద్రభారతిలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భీమన్న సమగ్ర గ్రంథాలను గవర్నర్ ఆవిష్కరించారు. భీమన్న సతీమణి హైమవతి భీమన్న నెలకొల్పిన పురస్కారాన్ని ప్రముఖ అభ్యుదయ కవి ఆవంత్స సోమసుందర్‌కు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. బోయిభీమన్న అరుదైన, అపూర్వమైన, ప్రతిభావంతుడైన కవి అని కొనియాడారు. అస్పృశ్య వర్గాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిన నవయుగ వైతాళికుడు భీమన్న అని స్తుతించారు. భీమన్న జీవితం, రచనలపై రూపొందించిన వెబ్‌సైట్‌ను మంత్రి గీతారెడ్డి ప్రారంభించారు. డా. సి.నారాయణరెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తూ.. తాను పద్మ పురస్కారాల కమిటీలో సభ్యుడిగా ఉన్నప్పుడు భీమన్న పేరును ప్రతిపాదిస్తూ.. విజ్ఞప్తి అందించానని, అయితే అప్పట్లో కమిటీలోని చాలా మంది కాదన్నారని చెప్పారు.